పీడీ యాక్టు నమోదు చేయాలి

- అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేష్‌పై చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు
- జిల్లా వ్యాప్తంగా అయ్యప్పస్వామి భక్తులు, ఏబీవీపీ నాయకుల ఆందోళన



రాజంపేట పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న అయ్యప్పస్వామి భక్తులు

సాక్షి, నెట్‌వర్క్: అయ్యప్పస్వామిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాస్తిక సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్‌పై పీడీ యాక్టు కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల శనివారం అయ్యప్పస్వామి మాలధారణ స్వాములు, ఏబీవీపీ, హిందూ వాహిని నాయకులు ఆందోళన చేపట్టారు. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలం రావులపల్లిలో గత నెల 19న ఆయన అనుచిత వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. చట్టపరంగా చర్యలు తీసుకోవాలని పలు పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. భక్తులు మనోభావాలు దెబ్బతినే విధంగా మాట్లాడటం సరికాదని గాంధారి మండలం గుడిమేట్ మహాదేవ్ ఆలయ పీఠాధిపతి మహాదేవ్ స్వామీజీ కామారెడ్డిలో మీడియాతో మాట్లాడుతూ డిమాండ్ చేశారు.



బాన్సువాడ పోలీస్ స్టేషన్‌లో..



మద్నూర్‌లో ధర్నా చేస్తున్న భక్తులు



మద్నూర్‌లో పోలీసులకు ఫిర్యాదు చేస్తూ..



భిక్కనూరులో రాస్తారోకో చేస్తున్న ఏబీవీపీ నేతలు..



మాట్లాడుతున్న గుడిమేట్ పీఠాధిపతి మహాదేవ్



భిక్కనూరులో..



జగదాంబతండా వద్ద ఆందోళన చేస్తూ..



దోమకొండలో పోలీసులకు ఫిర్యాదు చేస్తూ..



లింగంపేటలో ఆందోళన చేస్తున్న భక్తులు

క్లుప్తంగా

విద్యార్థులకు వైద్య పరీక్షలు



ఎల్లారెడ్డి: పట్టణంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో ఉన్న విద్యార్థులకు మత్తమాల పీహెచ్‌సీ సిబ్బంది శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవసరమైనవారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్‌లు నరేష్, కృష్ణ, పాపయ్య తదితరులు ఉన్నారు.

పనుల్లో నాణ్యత లోపిస్తే ఫిర్యాదు చేస్తాం

నాగిరెడ్డిపేట: ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రూ.14 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలని జెడ్పీటీసీ మనోహర్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. స్థానిక గోపాల్‌పేట బస్టాండ్‌లో చేపట్టిన సీసీ రోడ్డు పనులను శనివారం ఆయన పరిశీలించారు. పనుల్లో నాణ్యత కొరవడితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు దేవిసింగ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్రూం ఇళ్లు

నస్రుల్లాబాద్: అర్హులందరికి డబుల్ బెడ్రూం ఇళ్లు అందేలా చూస్తామని డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఇళ్ల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఆయన వెంట ఎంపీపీ పాల్త్య విఠల్, మండల పార్టీ అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, నాయకులు ప్రతాప్ సింగ్,కంది మల్లేష్,నాయిణి హన్మండ్లు, లక్ష్మి నారాయణ గౌడ్,ఫకీరా నాయక్, సాయిలు యాదవ్ తదితరులు ఉన్నారు.

దేశీదారు పట్టివేత

బిచ్కుంద: వాహనాల తనిఖీలో భాగంగా శనివారం దేశీదారు మద్యం పట్టుకున్నట్లు ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ, ఎస్సై అభిషేక్ తెలిపారు. మద్నూర్ మండలం మదన్‌హిప్పర్గ గ్రామానికి చెందిన ముకుందే సంతోష్ ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా పట్టుకొని అతని నుంచి 15 దేశీదారు బాటిళ్ల మద్యంతో పాటు వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

ప్రమాద బీమా కార్డుల అందజేత

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ సభ్యత్వం తీసుకున్న వారికి రాజీవ్ ప్రమాద బీమా గుర్తింపు కార్డును డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు శనివారం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కైలాస్ లక్ష్మణ్, ప్రభాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్యాంపునకు ఎంపిక

కామారెడ్డి అర్బన్: స్కౌట్స్ అండ్ గైడ్స్ 18వ జాతీయ స్థాయి జంబోరి క్యాంపులో పాల్గొనేందుకు జిల్లా నుంచి ఎంపికైన 8 మంది విద్యార్థులు, ఇద్దరు స్కౌట్ గైడ్‌లు, ఒక క్యాప్టెన్ శనివారం కామారెడ్డి రైల్వే స్టేషన్ నుంచి రాజస్థాన్‌కు బయలు దేరి వెళ్లారు. ఎస్‌కే చరణ్, ఎండీ నంబిల్, గుగులోత్ గోపాల్, ఎ.అర్చన, ఎ.శివాని, ఆర్.పూజ, ఒడ్డె స్పందన, డి.భార్గవీ, ఎం.ఆర్తి, కే.రజిత, కుసుమ వీణ, డి.సంధ్య 4 నుంచి 13వ తేదీ వరకు నిర్వహించనున్న జంబోరి క్యాంపునకు ఎంపికైన విషయం తెలిసిందే. వారిని డీఈవో ఎస్.రాజు, స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి తాడ్వాయి శ్రీనివాస్ అభినందించారు.

నాగిరెడ్డిపేట: స్కౌంట్స్ అండ్ గైడ్స్ జెంబోరి క్యాంపులో పాల్గొనేందుకు గోపాల్‌పేట మోడల్ స్కూల్‌కు చెందిన ఇద్దరు విద్యార్థులు బయలుదేరి వెళ్లారు. తొమ్మిదో తరగతికి చెందిన నబిల్ అహ్మద్, సీసకమ్మరి చరణ్ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్‌కు ఎంపికయ్యారు.

రూ. 64.86 కోట్లతో అభివృద్ధి పనులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జాజాల సురేందర్

ఎల్లారెడ్డి: నియోజకవర్గం అభివృద్ధి కోసం 2022లో రూ. 64.86 కోట్లు ఖర్చు చేసినట్లు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ వెల్లడించారు. శనివారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆర్అండ్‌బీ నిధులు రూ. 37.98 కోట్లు ఖర్చు చేసి రోడ్లు వేసినట్లు తెలిపారు. మత్తమాల, ఎల్రాపహాడ్ పీహెచ్‌సీలలో మరమ్మతులకు రూ. 84 లక్షలు, 56 పంచాయతీ భవనాల నిర్మాణానికి రూ. 11.20 కోట్లు, గ్రామీణ రోడ్ల మరమ్మతుల కోసం రూ.11.94 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణానికి టెండర్లు పూర్తయ్యాయని త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నాగిరెడ్డిపేట బస్టాండ్ అభివృద్ధికి రూ. 16 లక్షలు, లింగంపేట బస్టాండ్‌కు రూ. 40 లక్షలు కేటాయించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జలందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సతీష్, పలు గ్రామాల సర్పంచులు అశోక్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, కౌన్సిలర్లు సాయిలు, నీలకంఠం, బీఆర్ఎస్ నాయకులు నారాయణ, సాయిలు, రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

అంటరానితనం రూపు మాపాలి

రాజంపేట: అంటరానితనం రూపు మాపాలని అధికారులు సూచించారు. శనివారం మండలంలోని గుండారంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా స్థానికులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సంతోషి, ఆర్ఐ సంతోష్, సర్పంచ్ ర్యాకం లక్ష్మణ్, కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషిస్తే చర్యలు

లింగంపేట: పౌర హక్కులకు భంగం కల్గిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తహసీల్దార్ మారుతి వెల్లడించారు. శనివారం ఆయన మండలంలోని నల్లమడుగు పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా సమాజంలో అందరూ సమానం అన్నారు. కులం పేరుతో దూషిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండ మంజుల, ఆర్ఐ బాలయ్య, ఏఎస్సై రంగారావు, లక్ష్మన్, సాయిలు, అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



గుండారంలో మాట్లాడుతున్న అధికారులు

డ్రోన్‌తో మందు పిచికారి విధానంపై అవగాహన



లింగంపేట: మండలంలోని బానాపూర్‌తండాకు చెందిన రైతులకు డ్రోన్ ద్వారా పంటలకు మందులను స్ప్రే చేసే విధానంపై రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు శనివారం క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రోన్ వినియోగించడం వల్ల కూలీల కొరత, సమయం వృథా కాకుండా నియంత్రించవచ్చన్నారు. అన్ని రకాల పంటలకు డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈవో సంతోష్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు స్వామి, రంజిత్, రాజు, సాయికుమార్, హన్మంత్, సర్పంచ్ పీర్‌సింగ్, వసురాం, అనిల్ పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఆస్పత్రిని ప్రారంభించాలి

కామారెడ్డి అర్బన్: కామారెడ్డికి మంజూరైన ఈఎస్ఐ ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) అనుబంధ బీడీ కార్మిక మహాసంఘ్ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి సందుగారి రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత కార్మికులకు నెలకు కనీసం రూ. 5 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, లచ్చయ్య, రేణుక, పెద్ద శివయ్య, ఆటో యూనియర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నర్సింలు, రాష్ట్ర బాధ్యుడు చంద్రమౌళి, జిల్లా బాధ్యులు మేదరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న బీఎంఎస్ నాయకులు

వృద్ధులకు నిత్యావసర వస్తువుల పంపిణీ



వస్తువులు అందజేస్తున్న విద్యార్థులు

ఎల్లారెడ్డి: నూతన సంవత్సర వేడుకల కోసం జమ చేసుకున్న డబ్బుతో స్థానిక బ్రిలియంట్ స్కూల్ విద్యార్థులు లింగంపేట మండల కేంద్రంలోని వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు నిత్యావసర వస్తువులను శనివారం పంపిణీ చేశారు. దుప్పట్లు, శాలువా, స్వీట్లు ఇవ్వడంతో చిన్నారులను వృద్ధులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో బ్రిలియంట్ పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు హరిత, సంధ్య, మహేందర్ తదితరులు ఉన్నారు.

ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం



బోర్లంలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపీపీ నీరజ

బాన్సువాడ రూరల్: ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీపీ నీరజ వెల్లడించారు. శనివారం బోర్లంలో క్రీడా ప్రాంగణం కోసం ఎంపిక చేసిన స్థలాన్ని ఆమె స్థానిక నాయకులతో కలిపి పరిశీలించి వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రాంరెడ్డి, రెడ్‌క్రాస్ మండల అధ్యక్షుడు కమటాల శ్రీనివాస్ రెడ్డి, రైతుబంధు మండల డైరెక్టర్ పట్లోల్ల దేవేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ మంద శ్రీనివాస్, దడ్గి అహ్మద్, నందు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం

నాగిరెడ్డిపేట: నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం 60 మందికి రూ. 22.64 లక్షల విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ సీఎం కేసీఆర్ సహాయం చేస్తూ ఆయా కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, మాల్తుమ్మెద, తాండూర్ సొసైటీ చైర్మన్లు నర్సింలు, గంగారెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సిద్ధయ్య, నాయకులు ప్రతాప్‌రెడ్డి, కాశీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శన

దోమకొండ: మండల కేంద్రంలోని అభ్యుదయ పాఠశాలలో శనివారం విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. వైద్య, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ తదితర రంగాలకు సంబంధించి సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించారు. జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ శారద, సర్పంచ్ అంజలి, పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు సుదర్శన్‌రెడ్డి, సత్యంరెడ్డి తదితరులు వాటిని పరిశీలించారు.

'పది' పరీక్షల నిర్వహణ సమయం పెంచాలి

కామారెడ్డి టౌన్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రస్తుతం కేటాయించిన సమయానికి అదనంగా 30 నిమిషాలు కేటాయించాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు, తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ కుంబాల లక్ష్మణ్ యాదవ్ శనివారం విద్యాశాఖ జిల్లా సెక్టోరియల్ అధికారి శ్రీపతికి వినతిపత్రం అందజేశారు. గతంలో ఒక్కో సబ్జెక్టుకు రెండు పేపర్లు ఉండేవని ప్రస్తుతం ఆరు పేపర్లకు మాత్రమే కుదించడం వల్ల సమయం సరిపోదని వారు పేర్కొన్నారు.

ఆధ్యాత్మికం

వైభవంగా అయ్యప్పస్వామి మండల పూజ



కామారెడ్డి టౌన్: కామారెడ్డి అయ్యప్ప ఆలయ 33వ మండల పూజ మహోత్సవాన్ని శనివారం వైభోపవేతంగా నిర్వహించారు. అనంతరం ఆభరణాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఆలయంలో మహాగణపతి, సుదర్శన, మూల మంత్ర, నవ చండీ హోమం, శివపార్వతుల కల్యాణం, సహస్ర కలశాభిషేకం నిర్వహించారు.

శోభాయాత్ర

సదాశివనగర్: అయ్యప్పస్వామి మాలదారులు మండల కేంద్రంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామ స్మరణతో గ్రామం మారుమోగింది. కార్యక్రమంలో హోటల్ రాజు, చిట్టెపు వీరారెడ్డి, సర్పంచ్ బద్దం శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ వంకాయల రవి, ఎంపీటీసీ బీరయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజేందర్, విశ్వేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల నర్సారెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన భక్తి గీతాలు



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో రాజన్న సిరిసిల్ల ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన జై వాసవి సేవా సమితి ప్రతినిధులు ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. ఆలయ కమిటీ చైర్మెన్ శనిగరం కమలాకర్ రెడ్డి, ఈవో ప్రభు రామచంద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

శబరిమలకు ఎమ్మెల్యే

నిజాంసాగర్(జుక్కల్): శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌సింధే శనివారం బయలుదేరి వెళ్లారు. ప్రతి ఏటా నూతన ఏడాది రోజున అయ్యప్పస్వామిని దర్శించుకునేందుకు వెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు.

గంగపుత్రులకు అండగా ప్రభుత్వం

రామారెడ్డి: గంగపుత్రులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని రామారెడ్డి సర్పంచ్ సంజీవ్ పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసిన చేప పిల్లలను గంగపుత్రులతో కలిసి మండల కేంద్రంలోని ధర్మారం చెరువులో వదిలారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వర్ధన్‌రెడ్డి, పూర్ణిమ రామారెడ్డి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు నామాల లింబాద్రి, డైరెక్టర్ లక్ష్మాగౌడ్, హేమంత్‌కుమార్, నామాల శ్రీనివాస్, యాదగిరి, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెరువులో రొయ్య పిల్లల విడుదల

కామారెడ్డి అర్బన్: మత్స్యకారుల జీవనోపాధి కోసం కామారెడ్డి పెద్ద చెరువులో శనివారం దాదాపు రెండు లక్షల రొయ్య పిల్లలను వదిలారు. ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ చొరవ చూపడం వల్లే రొయ్య పిల్లలు వచ్చాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పి.రాజేశ్వర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారి వరదరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జి.ఇందుప్రియ, కామారెడ్డి మత్స్యసహకార సంఘం అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు ఉరుదొండ వనిత తదితరులు పాల్గొన్నారు.



ధర్మారం చెరువులో చేప పిల్లలను వదులుతున్న సర్పంచ్ సంజీవ్

పీఆర్టీయూ క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సురేందర్



బాన్సువాడలో డీసీసీబీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి..

సాక్షి, నెట్‌వర్క్: పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆవిష్కరించారు. బాన్సువాడలో డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ పాల్త్య విఠల్, ఎంఈవో నాగేశ్వరావు, మద్నూర్‌లో ఎంఈవో రాములు, సర్పంచ్ సురేష్, పిట్లంలో ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి, బిచ్కుందలో ఎంపీపీ అశోక్ పటేల్‌తో పాటు పీఆర్‌టీయూ నాయకులు క్యాలెండర్ల ఆవిష్కరణలో పాల్గొన్నారు.

పండిత్ పరిషత్ క్యాలెండర్..

కామారెడ్డి అర్బన్: రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (తెలంగాణ) కామారెడ్డి జిల్లా శాఖ క్యాలెండర్‌ను డీఈవో ఎస్.రాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యూపీపీటీ జిల్లా అధ్యక్షుడు నార్ల అరుణ్‌కుమార్, కార్యదర్శి అబ్దుల్ రజాక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గఫూర్ శిక్షక్, కార్యదర్శి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డీఈవో రాజు

సంక్షిప్తం

కాంగ్రెస్ నాయకుల అరెస్ట్

బిచ్కుంద: ప్రగతి భవన్ ముట్టడికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. మండల అధ్యక్షుడు గంగాధర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించడమే కాకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆరోపించారు.

పిట్లం: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడి కోసం వెళ్తున్న తమను అరెస్టు చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారని జుక్కల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రోజ్ పేర్కొన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో వేడుకలు నిషేధం

పెద్దకొడప్‌గల్: నూతన సంవత్సర వేడుకలను బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించడం నిషేధం అని ఎస్సై విజయ్ కొండ తెలిపారు. వాహనాలపై వేగంగా వెళ్ల కూడదన్నారు.

డోంగ్లీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడి నియామకం

మద్నూర్: డోంగ్లీ మండల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా శశంక్ పటేల్‌ను నియమించినట్లు ఎమ్మెల్యే హన్మంత్‌సింధే ప్రకటించారు.

ఎల్ఈడీ బల్బుల అందజేత

దోమకొండ: మండలంలోని గొట్టిముక్కుల, అంచనూరు గ్రామాల్లో శనివారం ఎంపీ బీబీపాటిల్ నిధులు ద్వారా మంజూరైన ఎల్ఈడి బల్బులను పంచాయితీ పాలకవర్గాలకు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, ఎంపీపీ కానుగంటి శారద, సర్పంచ్ దర్పల్లి స్వరూప, బురాని సమత, ఏఎంసీ డైరెక్టర్ ముదాం గంగయ్య పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలం చిట్యాల గ్రామంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ విద్యుత్ దీపాలను సర్పంచ్ కవిత ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాజమణి, ఉప సర్పంచ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్ల నిర్వహణను పట్టించుకోని ప్రభుత్వం

కామారెడ్డి టౌన్: సంక్షేమ హాస్టళ్ల నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి ఆరోపించారు. చాలా చోట్ల కనీస మౌలిక వసతులు కూడా లేవన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముదాం అరుణ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

బాన్సువాడ రూరల్: మండలంలోని ఇబ్రాహింపేట్ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలను సర్పంచ్ నారాయణరెడ్డి తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందుతున్న పౌష్టికాహారం గురించి ఆరా తీశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి నవీన్‌కుమార్, నాయకులు ఉద్దర రాజు, రవి తదితరులు ఉన్నారు.